క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

రేగొండ: మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి నేడు (ఆదివారం) ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లబ్ధిదారులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సీఐని కలిసిన కార్మికులు



భూపాలపల్లి అర్బన్: సింగరేణిలో పని చేస్తున్న ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు శనివారం సీఐ నరేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిశారు. ఈ సందర్భంగా సీఐని సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షుడు కోల నాగేంద్రబాబు, నాయకులు సతీష్, రాజ్ కుమార్, కార్తీక్ పాల్గొన్నారు.

ఎస్సైపై ఫిర్యాదు

రేగొండ: తనను అకారణంగా ఎస్సై సందీప్‌కుమార్ కొట్టాడని చిట్యాల సీఐ మల్లేశ్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు గాజె వీరస్వామి తెలిపాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన తన మామ పంచగిరి వీరస్వామి, బండారి రాజు వ్యవసాయ భూమి వద్ద గొడవ పడ్డారని తెలిపారు. దీంతో బండారి రాజు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, తన మామను తీసుకుని స్టేషన్‌కు రావాలని ఎస్సై ఫోన్ చేసినట్లు తెలిపాడు. దీంతో పోలీస్‌స్టేషన్ వెళ్లి మాట్లాడుతున్న క్రమంలో అకారణంగా కొట్టాడని సీఐకు ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు తెలిపాడు. ఈ ఘటనపై ఎస్సై సందీప్ కుమార్‌ను వివరణ కొరగా.. ఈ నెల 17న బండారి రాజు అనే వ్యక్తి తన వ్యవసాయ భూమి వద్ద హద్దు రాళ్లు పంచగిరి వీరస్వామి, గాజె వీరస్వామి తొలగించారని ఫిర్యాదు చేయగా విచారణలో నిజమని తేలడంతో వారిపై కేసు నమోదు చేయగా నోటీసులివ్వడానికి స్టేషన్‌కు పిలిచినట్లు తెలిపారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం



కాటారం: బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అవార్డులు పొందిన పలువురిని జయశంకర్ సారస్వత సమితి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని దేవరాంపల్లికి చెందిన మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్‌రావు లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ ఇంటర్నేషనల్ అవార్డు, మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన చిలుముల మధుబాబు జాతీయ కళారత్న అవార్డు పొందారు. దీంతో ఇరువురిని సారస్వత సమితి సభ్యులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సమితి ప్రతినిధులు గడ్డం లక్ష్మయ్య, నల్లగొండ సురేశ్, పసుల శంకర్, బోనాల శ్రీశైలం, పుల్లూరి నాగేశ్వరరావు, బొడ్డు రాజబాబు, సత్యనారాయణరెడ్డి, శరత్, అడప శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



మల్హర్: మండలంలోని పెద్దతూండ్ల జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం తిరుపతి శనివా రం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పరీక్షల్లో ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. ప్రతి విద్యార్థి రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేసుకొని రోజూ ఉదయం, సాయంత్రం రెండు గంటలు చదవాలన్నారు. స్టడీ మెటీరియల్ సేకరించిన సోషల్ టీచర్ ఐత మహేందర్‌ను ఈ సందర్భంగా హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకూబ్ పాషా, సవిత, శివకృష్ణ, ఓఎస్ సందీప్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

ఏటూరునాగారం: ఏటూరునాగారంలోని గిరిజన భవన్‌లో ఈనెల 22, 23వ తేదీల్లో నిర్వహించే ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ పాడెం రత్నం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు సభలకు హాజరై ఐక్యత చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్దన్, నాయకులు ఎట్టి రాజబాబు, కాపుల సమ్మయ్య, సోలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన సేవలు

- విద్యావనరుల కేంద్రానికి తాళం
- 13 రోజులుగా కొనసాగుతున్న ఉద్యోగుల సమ్మె



తాళం వేసి ఉన్న మండల విద్యావనరుల కేంద్రం

కాటారం: తమ న్యాయమైన డిమాండ్ల నెరవేర్చడం కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెతో మండలంలో విద్యాశాఖ ద్వారా అందించే పలు సేవలకు బ్రేక్ పడింది. విద్యాబోధన మినహా విద్యావనరుల కార్యాలయానికి సంబంధించిన పలు పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యూలరైజేషన్ చేయడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖలో ఆయా విభాగాల్లో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు దిగారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో 13 రోజులుగా పూర్తిగా విధులను బహిష్కరించి సమ్మెకు పూనుకున్నారు. దీంతో మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రానికి తాళం పడింది. కార్యాలయంలో ఎంఈఓ మినహా మిగితా ఉద్యోగులంతా సమగ్ర శిక్ష ద్వారా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమితులైనవారే. అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ నెరవేర్చకపోవడంతో సమ్మెకు శ్రీకారం చుట్టారు. కాగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉండటంతో విద్యాశాఖలోని ఆయా విభాగాల్లో పలు సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఎమ్మార్సీ ద్వారా అందాల్సిన మధ్యాహ్న భోజన నిర్వహణ బిల్లుల తయారీ, ఇతరాత్ర బిల్లుల తయారీ నిలిచిపోయింది. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరుతున్నారు. దీంతో ఉద్యోగుల సమ్మె ఎప్పుడు ముగుస్తుందో.. ఎమ్మార్సీ కార్యాలయం ఎప్పుడు తెరుచుకుంటుందో అని పలు పనులపై వచ్చే వారు ఎదురుచూస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మల్హర్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని యంఐఎస్ కోఆర్డినేటర్ స వేందర్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మా ట్లాడుతూ..మాట్లాడుతూ.. ఎమ్మార్సీ కార్యాలయంలో పని చేసే సమగ్ర శిక్ష ఉద్యోగులు 13 రోజులుగా సమ్మెలో పాల్గొంటున్నట్లు చెప్పారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యూలర్ చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ ఎం.సంపత్ సీఆర్పీలు ఎల్.సమ్మయ్య, సమత, పుష్పలత, ఐఆర్పీలు జనార్దన్, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

- ఎస్సై పవన్ కుమార్



మాట్లాడుతున్న ఎస్సై పవన్‌కుమార్

కాళేశ్వరం: గ్రామాల్లో అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై పవన్ కుమార్ అన్నారు. మహదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపిస్తే వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాహన పత్రాలను పరిశీలించి నంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామంలోని సెంటర్ వద్ద గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని, రాబోవు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిషేధిత పదార్థాలైన గుడుంబాను ప్రోత్సహించొద్దన్నారు. ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, హెడ్‌కానిస్టేబుల్ పున్నం, కానిస్టేబుల్స్ కిషన్, చంద్రమోహన్, తిరుపతి, తెలంగాణ స్పెషల్ పోలీసులు, హోంగార్డులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



సన్మానిస్తున్న క్రీడాకారులు

కాటారం: రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2024లో భాగంగా జిల్లా స్థాయి షటిల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ఆదర్శనగర్ కాలనీకి చెందిన విద్యార్థులు మేరుగు వరుణ్, చినాల కార్తికేయరెడ్డిలను మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాలనీ షటిల్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షటిల్ క్రీడాకారులు ఆత్మకూరి కుమార్, రమేశ్‌నాయక్, కుమ్మరి అశోక్, గడ్డం కొంరయ్య, ఊదరి లక్ష్మణ్, పున్నం రమేశ్, ఓలపు శ్రీనివాస్, మారుపాక రాజేంద్రప్రసాద్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

- ప్రిన్సిపాల్ నాగలక్ష్మి



కాటారం: ధ్యానం చేస్తున్న విద్యార్థినులు

కాటారం: ధ్యానం, యోగాతో మానసిక ప్రశాంతత నెలకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కాటారం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని శనివారం కళాశాలలో నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ మెడిటేషన్ చేసి యోగా, ధ్యానం ప్రాముఖ్యతపై వారికి వివరించారు. విద్యార్థులు ప్రతీ రోజు యోగా తరగతులకు హాజరై ఏకాగ్రత పెంపొందించుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం వల్ల శరీరం, మనస్సుకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ గౌతమి, పీఈటీ శ్రీవిద్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



టేకుమట్ల: గణిత మేళాలో ఉపాధ్యాయులు



రేగొండ: రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

టేకుమట్ల: మండలంలోని వెలిశాల ప్రాథమిక పాఠశాలలో శనివారం రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణిత మేళాలో చతుర్వి ద ప్రక్రియలు, స్థాన విలువలు, కాలం, కాలామానిని, త్రిమితీయ ఆకారాలు, బరువులకు సంబంధిచిన విషయాలపై విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. మండల విద్యాధికారి సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, ఉపాధ్యాయులు ప్రసాద్, మియాపురం జగన్నాథం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ పల్లెర్ల రమా పాల్గొన్నారు.

రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట, చిన్నకొడేపాకలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గణిత శాస్త్రం అభివృద్ధి, మానవాళి పెరుగుదలలో దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు గిరిధర కృష్ణ, రాజేందర్, చక్రధర్, కుమారస్వామి, శ్రీధర్, కోటిలింగం, మహేందర్, శిరీష, శ్రీనివాస్, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.



కాటారం: ప్రాజెక్టులు, నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కాటారం: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించి దేశం గర్వించదగిన మేధావులుగా ఎదగాలని ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నిర్వహించిన మ్యాథ్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన పలు గణితశాస్త్ర ప్రాజెక్టులు, వివిధ నమూనాలను అబ్బురపర్చాయి. ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు బిఏరావు, వెంకట్రాజం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి



రేగొండ: బూత్ అధ్యక్షులతో నాయకులు



చిట్యాలలో..

- నాగపూరి రాజమౌళి

చిట్యాల: ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకపోవాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి కోరారు. శనివారం మండలంలోని గోపాలపూర్ గ్రామంలో బూత్ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రధాని చేపట్టిన సంక్షేమ పథకాలే ప్రజలకు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేశ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, నాయకులు గొర్రె శేషి, శ్రీనివాస్ గౌడ్, సదానందం, చెన్నవేన సంపత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రేగొండ: మండల కేంద్రంతో పాటు రావులపల్లి, గడిపల్లి, పెద్దంపల్లి గ్రామాల్లో బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులను జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి నియమించారు. రేగొండ 223వ బూత్ అధ్యక్షుడిగా చల్ల విక్రమ్, 224వ బూత్ అధ్యక్షుడిగా నేరెళ్ల శంకర్, గడిపల్లి 225వ బూత్ అధ్యక్షుడిగా వాకిటి ముత్యం, పెద్దంపల్లి 226వ బూత్ అధ్యక్షుడిగా అంబటి రాజ్‌కుమార్, రావులపల్లి 227వ బూత్ అధ్యక్షుడిగా పున్నం రఘును నియమించారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెంపల్లి పాపయ్య, మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్, నాయకులు శివక్రిష్ణ, సమ్మిరెడ్డి, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రేగొండ: మాదిగల మహాగర్జన వాల్‌పోస్టర్‌ను ఎమ్మార్పీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమురయ్య మండల కేంద్రంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 19న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల మహాగర్జన సభకు 58 దళిత కులాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లాకార్జున్, నాయకులు రవికుమార్, సదన్ కుమార్, దాట్ల భద్రయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాపై కేసు నమోదు చేయాలి

- పుల్ల మల్లయ్య



అమిత్‌షా చిత్రపటాన్ని దహనం చేస్తున్న నాయకులు

చిట్యాల: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్‌ను అవహేళన చేసి మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను పదవి నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం అమిత్‌షా చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హోంశాఖ పదవిలో ఉండి అబేడ్కర్‌ను అవమానించడం సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైన క్షమపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దూడ పాక నరేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు, నాయకులు నెరేళ్ల సమ్మయ్య, సదానందం, చందర్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో పశువైద్య శిబిరం



పశువైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

కాటారం: మండలంలోని మేడిపల్లిలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పలు వ్యాధులతో బాధపడుతున్న పశువులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి దీరజ్ మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంతో పాటు పాడిపశువుల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఆడదూడల సంతతి పెంపొందించే వీర్యం అందుబాటులో ఉందని గేదెలు, ఆవులకు కృత్రిమ గర్భాదారణ ద్వారా ఆడదూడలకు జన్మనిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాఘవ, వీఏ రాజశేఖర్, గోపాలమిత్ర శ్రీనివాస్, పోశాలు, నజీమ, పాడి రైతులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

కాటారం: మండలంలోని మేడిపల్లిలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పలు వ్యాధులతో బాధపడుతున్న పశువులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి దీరజ్ మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంతో పాటు పాడిపశువుల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఆడదూడల సంతతి పెంపొందించే వీర్యం అందుబాటులో ఉందని గేదెలు, ఆవులకు కృత్రిమ గర్భాదారణ ద్వారా ఆడదూడలకు జన్మనిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాఘవ, వీఏ రాజశేఖర్, గోపాలమిత్ర శ్రీనివాస్, పోశాలు, నజీమ, పాడి రైతులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

వెంకటాపురం(ఎం): ప్రతీ నెల విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులు సమీక్షిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి హర్షం రాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సుమారు 100 రకాల ఆహార పదార్థాలు ఇంటివద్ద తయారు చేసుకొని తీసుకరాగా పాఠశాలలో ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు రాధిక, ఉపాధ్యాయులు గొల్లపల్లి సాంబయ్య, జనగాం బాబురావు, చెన్న కేశవరావు, సంధ్యారాణి, ఫిరోజ్, కిరణ్, వేణు, కిషోర్, మహేష్, స్రవంతి, అంబేడ్కర్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించాలి

విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతినెల రెండుసార్లు పాఠశాలను సందర్శించాలని జవహర్‌నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాజుల అశోక్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని జవహర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో హెచ్ఎం అశోక్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. పాఠశాలలో పిల్లలు చదువుతున్న తీరును, పాఠశాల పరిశుభ్రత, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా లేదా అని తల్లిదండ్రులు పాఠశాలను సందర్శిస్తేనే తెలుస్తుందన్నారు.

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, వనజ, సుగుణ దేవి, వెంకటలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



మల్హర్: పరామర్శిస్తున్న నాయకులు



టేకుమట్ల: పరామర్శిస్తున్న కొమురయ్య

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన నానవేని కనకలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను యాదవ సంఘం మండల అధ్యక్షుడు మాదం కొమురయ్య శనివారం పరామర్శించారు. సభ్యులు పోతనవేని ఐలయ్య, తోడేటి కుమార్, దాసరి కుమార్, కుర్రె మల్లయ్య, ఉద్దమారి మహేష్‌యాదవ్, అల్లం ఓదెలు, సతీష్, అనిల్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

మొగుళ్లపల్లిలో..

మండల కేంద్రానికి చెందిన నిమ్మల సదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంగళంపల్లి శ్రీనివాస్, నిమ్మల భద్రయ్యలు పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందించారు. బాలకిషన్, వేమనాదం, చందర్, నర్సయ్య, ప్రభాకర్, రాజు, నర్సింగరావు, సాంబయ్య, ప్రభాకర్ ఉన్నారు.



మొగుళ్లపల్లిలో బియ్యం అందజేస్తున్న నాయకులు

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన మల్లేశ్, పెద్దతూండ్ల గ్రామానికి చెందిన బతుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గోనె శ్రీనివాసరావు, మండల నాయకులు యాదగిరి రావు, నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు మధుసూదన్‌రావు, రమేశ్, లక్ష్మణ్, సమ్మయ్య, మొగిలి, సమ్మయ్య, రాజయ్య, పాల్గొన్నారు.

బాలికలు లక్ష్యాన్ని చేరుకోవాలి



వెంకటాపురం(ఎం): మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో బాలుల, మహిళా హక్కుల పరిరక్షణ చట్టాలపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ.. ఆడపిల్లను బతకనిస్తే అమ్మను గౌరవించినట్లేనని అన్నారు. బాలికలు స్వేచ్ఛగా ఎదుగుతూ క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఔట్ రిచ్ వర్కర్ స్వర్ణలత, లిటరసీ శిరిష, భరోసా సిబ్బంది స్వర్ణలత, తిరుమల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సర్వర్ అహ్మద్ ఉన్నారు.